క్లుప్తంగా

కంప్యూటర్, ప్రింటర్ వితరణ



కంప్యూటర్, ప్రింటర్ అందజేస్తున్న రిటైర్డ్ డాక్టర్ సీతారామశర్మ

తుగ్గలి: స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి రిటైర్డ్ డాక్టర్ తుగ్గలి సీతారామ శర్మ(సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు) రూ.45 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రింటర్‌ను విరాళమిచ్చారు. శనివారం తన సోదరుని కుమారుడు రవీంద్ర నాథశర్మతో కలిసి వీటిని ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డికి అందజేశారు.

కొనసాగుతున్న సర్వే

మద్దికెర: మండలంలోని ఆయా గ్రామాలలో కులగణన సర్వే కొనసాగుతున్నట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి శనివారం తెలిపారు. జిల్లా అధికారుల మేరకు ఈనెల 28 వరకు సర్వే కొన సాగుతుందని సచివాలయ సిబ్బంది, వలం టీర్లు తమ పరిధిలో ఉన్న ఇంటింటికి వెళ్లి పూర్తి వివరాలకు సేకరించి నమోదు చేయాలన్నారు. ఇందుకోసం ప్రజల తమ కుటుంబం వివరా లు అందించి సహకరించాలని సూచించారు.

22న వెల్దుర్తిలో రాములోరి గ్రామోత్సవం

వెల్దుర్తి(కృష్ణగిరి): ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామమందిరంలో ఈనెల 22న సోమవారం శ్రీరాముల విగ్రహ ప్రాణ ప్రతిష్టను పురస్కరిం చుకుని వెల్దుర్తి మండల కేంద్రంలోని మెయిన్ బజారులో ఉన్న శ్రీరాముల వారి ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం మాజీ ఎంపీపీ దశర థరామిరెడ్డి,కోదండ, వెంకట్‌నాయుడు, రామాం జనేయులు, పలువురు ప్రముఖులు స్థానిక ఆంజ నేయస్వామి ఆలయంలో సమావేశమై చర్చిం చారు.పెద్దలు, గ్రామస్తులు, భక్తులందరి సహ కారంతో 22న ఉదయం గం.5.30ని.లకు అభిషే కాలు, 9 గంటలకు అర్చన , ధూపదీప నైవేద్యం, హారతి, 10.30 గంటల నుంచి సీతా, రామ, లక్ష్మ ణుల ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం నిర్వహి స్తూ,పలు ఆంజనేయస్వామి ఆలయాలలో పూజాది కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలి పారు. అలాగే హైవే -44 వద్ద ఉన్న 51 అడుగుల భారీ అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మ హిళా భక్తులకు ఒడిబియ్యం కార్యక్రమం ఏర్పా టు చేసినట్లు పీఠాధిపతి రామాంజనేయులు తెలిపారు.

ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు



అయోధ్య రామమందిర చిత్ర పటం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆస్పరి: మండలంలోని యాటకల్లు గ్రామంలో శనివారం బీజేపీ నాయకులు, శ్రీరామ భక్తులు గోవిందరాజులు, నారాయణ, కారుణాకర్, బాలాజీస్వామి, భజన చేసుకుంటూ ప్రతి ఇంటికి అయోధ్య అక్షింతలు,శ్రీరాముని చిత్ర పటం అం దజేశారు.అంతకు ముందు సుంకుల మ్మ అవ్వ ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహప్రతి ష్ఠాపన జరుగుతున్నందున ఆరోజు ప్రతి ఇం టిలో ఐదు దీపాలు వెలగించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట



విగ్రహాలకు పూజలు చేస్తున్న దాతలు, అర్చకులు

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామం లో ప్రసిద్ధి చెందిన శ్రీరంగనాథస్వామి ఆలయ రాతి తోరణం వద్ద శనివారం భక్తిశ్రద్ధలతో అర్చకులు రంగస్వామి శ్రీరాముడు, ఆంజనే యస్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట చేశారు. ముం దుగా విగ్రహ దాతలు పారా రామచంద్రప్ర సాద్, పారా విశ్వనాథ్ ఆలయంలో స్వామి వా రికి అభిషేకం, అష్టోత్తర నామార్చన, ఆలయ ప్రదక్షిణలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మూడు రోజుల నుంచి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉదయం విగ్రహ ప్రతిష్ట చేసి పూజలు చేసి పూజలకు విచ్చేసిన భక్తులకు అన్నదానం చేసి నట్లు ఆలయ చైర్మన్ దస్తగిరిగౌడ్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నందవరం: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారి, పీఆర్ ఏఈ జయన్న పరిశీలించారు. శనివారం మండల పరిధిలోని పెద్దకొత్తిలి, చిన్నకొత్తిలి, గురజాల, కొత్తకైరవాడిలోని పోలింగ్ కేంద్రాల ను ఎన్నికల సెక్టోరియల్ అధికారి పరిశీలించా రు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల కేంద్రా లలో మౌలిక వసతుల కల్పించనున్నామని పేర్కొన్నారు. ర్యాంపులు, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లను పర్యవేక్షించామన్నారు. పోలింగ్ కేంద్రాలలో ముఖ్యంగా ర్యాంపుల నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు.

ముగిసిన 'ఆడుదాం-ఆంధ్ర' పోటీలు

తుగ్గలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం-ఆంధ్ర' మండల స్థాయి క్రీడా పోటీలు శని వారం ముగిశాయి. పెండేకల్లు రైల్వే జంక్షన్ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ క్రికెట్ పోటీ ఉత్కంఠ భరితంగా సాగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన చెన్నంపల్లి జట్టు 10ఓవర్లలో 81 పరు గులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఉప్పర్లప ల్లి సచివాలయ పరిధిలోని బాటతండ జట్టులో రాము డునాయక్ ఆఖరు బంతికి భారీసిక్స్ కొట్టి విజయం చేకూర్చాడు. ఫైనల్ పోటీలో బాటతండ జట్టు విజయం సాధించి నియోజకవర్గ పోటీలకు ఎంపికైం ది. విజేతగా నిలిచిన జట్టు సభ్యులను సర్పంచ్ బాలమ్మ, గౌరవ సలహాదారు రామనాయక్, తండా వాసులు అభినందించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు పాండురంగరాజు, వేణుగోపాల్, చందునా యక్, అనుమన్న పాల్గొన్నారు.





విజేత బాటతండ జట్టుతో ఫిజికల్ డైరెక్టర్లు, ఆస్పరి క్రికెట్ జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఎంపీడీఓ రాణెమ్మ

క్రికెట్ విజేత ఆస్పరి

ఆస్పరి: 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో విజేతగా నిలిచిన ఆస్పరి క్రికెట్ జట్టు సభ్యులకు శనివారం మండల పరిషత్ కార్యా లయం ఆవరణలో ఎంపీడీఓ రాణెమ్మ క్రికెట్ కిట్ అం దజేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాల్లో నైపుణ్యమున్న క్రీడాకారులను వెలికి తీసేం దుకు ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం చేపట్టిం దన్నారు. ఆలూరు నియోజకవర్గ స్థాయిలో ఆస్పరి మండల క్రీడాకారులు విజేతలుగా నిలవాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో ఈఓఆర్‌డీ సూర్య నరసింహా రెడ్డి, పీడీ ఆనందరావు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



విజేత నిట్రవట్టి జట్టుకు క్రికెట్ కిట్‌ను అందజేస్తున్న అధికారులు

హాలహర్వి: ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంలో మం డల స్థాయి క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన నిట్ర వట్టి జట్టుకు శనివారం ఎంపీడీఓ ఆంథోనీ, తహసీ ల్దార్ మల్లికార్జున, అర్దగేరి సర్పంచ్ గురుదాస్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ఆడుదాం-ఆంధ్ర కార్యక్ర మాన్ని చేపట్టిందన్నారు. క్రీడల్లో రాణించి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. శనివారం జరిగిన క్రికెట్ ఫైనల్‌లో గూళ్యం, నిట్రవట్టి జట్లు తలపడగా నిట్ర వట్టి జట్టు విజయం సాధించిందన్నారు. కార్యక్రమం లో పీఈటీలు ఈరన్న, ఎలిజబెత్‌రాణి, ప్రతాప్, గౌతమి పాల్గొన్నారు.

విజేత హెబ్బటం



హొళగుందలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ తదితరులు

హొళగుంద: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగిన మండల స్థాయి క్రికెట్ ఫైనల్స్‌లో హెబ్బటం జట్టు విజేతగా నిలిచింది. ఎంపీడీఓ సుభాషిణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రాజశే ఖర్ పోటీలను నిర్వహించారు. సెమీ ఫైనల్ ఆ తర్వాత ఫైనల్ మ్యాచ్‌లో హెబ్బటం, సుళువాయి జట్లు తలపడ్డాయి. సుళువాయి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 56 పరుగులు చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన హెబ్బటం జట్టు 7 ఓవ ర్లలో 57 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మనోజ్ నిలిచాడు.

సిగ్గు..సిగ్గు!

- టీడీపీ వారికే కండువాలు వేసి పార్టీ మారారని అసత్య ప్రచారం

తుగ్గలి: తెలుగుదేశం పార్టీకి చెందిన వారికే కండు వాలు వేసి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పార్టీ మారారని ప్రచారం చేసుకోవడం ఆ పార్టీ నాయకు లకే చెల్లిందని వైఎస్సార్‌సీపీ నాయకులు రాంపల్లి మాజీ సర్పంచ్ లాలన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ రాంపల్లిలో శుక్రవారం కొం దరు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు టీడీపీలో చేరినట్లు కండువాలు వేసి ఫొటోలు పత్రికల్లో వేయించుకొని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నార న్నారు. నిజమైన కార్యకర్తలు, అభిమానులు వైఎ స్సార్‌సీపీని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయ కత్వాన్ని వదిలి వెళ్లరన్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందిన వారంతా జగనన్నను ఆదరిస్తూనే ఉంటా రన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే మరోసారి టీడీపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు.

యార్డ్ చైర్మన్‌ను కలిసిన సెక్రటరీ



చైర్మన్ నారాయణకు బొకే అందజేస్తున్న సెక్రటరీ సునీత

చిప్పగిరి: ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ నారా యణను ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సెక్రటరీ సునీత శనివారం గుమ్మనూరులో మర్యాద పూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై చర్చించుకున్నారు.

రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమప్ప సర్కిల్‌కు నలువైపులా చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ వైపు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డితో కలిసి ఆయన పరిశీలిం చారు. నీలకంఠేశ్వర స్వామి జాతర మహోత్సవం పురస్కరించుకొని రూ.90 లక్షలతో బీటీ రోడ్లు, జీబ్రాలైన్ల ఏర్పాట్ల పనులను చేపడుతున్నామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈలు నీరజ, మనోహర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, కౌన్సిలర్ శివప్రసాద్, టౌన్‌బ్యాంక్ చైర్మన్ యూకే రాజశేఖర్ పాల్గొన్నారు.



రహదారి పనులను పరిశీలిస్తున్న ఎర్రకోట జగన్, కమిషనర్

రోగులకు అందుబాటులో ఉండాలి

- ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

ఎమ్మిగనూరు రూరల్: ప్రభుత్వాసుపత్రిలో రోగుల కు వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలు అం దించాలని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జరిగిన హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. 100 పడకల హాస్పిటల్‌ను త్వరగా పూర్తయితే రోగులకు మెరు గైన వైద్యసేవలు అందించే అవకాశం ఉందని త్వరగా పను లు పూర్తి చేసే విధంగా చూడాలని తెలిపారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నియో జకవర్గ సమన్వయకర్త మాచాని వెంకటేష్, సూప రింటెండెంట్ డాక్టర్ మైత్రేయి, డాక్టర్ బాలాజీకు మార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ భరోసా

ఎమ్మిగనూరుటౌన్: పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ భరోసా అని ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అన్నారు. శని వారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కెఎస్ రఘు, వైఎ స్సార్‌సీపీ నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్ర కోట జగన్‌మోహన్‌రెడ్డి, సమన్వయకర్త మాచాని వెంకటేశ్వర్లుతో కలిసి స్థానిక ధీరన్ కేర్ ఆస్పత్రిలో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ యూని ట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం కల్పిం చిన ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ముమ్మరంగా కులగణన





ఆలూరులో కులగణన సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది, వెల్దుర్తిలో సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

ఆలూరు రూరల్: మండల వ్యాప్తంగా 17 సచివా లయాల్లో కులగణన ముమ్మరంగా సాగుతోంది. తప్పులు లేకుండా సర్వే చేయాలని అధికారులు వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కులగణన ద్వారా సమాజంలోని ఆర్థిక, సామాజిక స్థితిగతులు తెసుకునేందుకు ప్రభుత్వం కులగణ సర్వే చేపట్టింది. ఇందులో భాగంగానే సర్వేకు వచ్చిన సిబ్బందికి ప్రజలు సహకరించాలని అధికా రులు కోరుతున్నారు.

వేగంగా కుల గణన

నందవరం: కుల గణన సర్వే వేగవంతంగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి, గ్రామ వలం టీర్లకు తహసీల్దార్ నిత్యానందరాజు సూచించారు. శనివారం టి.సోమలగూడూరు సచివాలయంలో కుల గణన సర్వేను తహసీల్దార్ పరిశీలించి, వివ రాలు సేకరించారు. ఈ నెల 28లోగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పం చాయతీ కార్యదర్శి నౌసన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న కులగణన

కృష్ణగిరి: కుల గణన సర్వే మండల వ్యాప్తంగా కొనసాగుతున్నట్లు ఎంపీడీఓ రామస్వామి తెలి పారు. శనివారం ఆయన మాట్లాడుతూ వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు తమ పరిధిలోని ఇళ్ల వద్దకు వెళ్లి ఆయా కుటుంబాల వివరాలను సేకరిం చి ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి(కృష్ణగిరి): సచివాలయ ఉద్యోగులు, వలం టీర్లు కులగణన సర్వేను అంకిత భావంతో చేప డుతున్నారు. పగటి పూట సర్వే మందకొడిగా సాగు తుండడంతో శనివారం వెల్దుర్తి మండలంలోని పలు సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు పొద్దుపో యాక కూడా సర్వే నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు



పెద్దకొత్తిలిలో ఎద్దుకు టీకా వేస్తున్న వెటర్నరీ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి

నందవరం: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కు టీకాలు వేస్తున్నట్లు వెటర్నరీ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని పెద్ద కొత్తిలి, చిన్నకొత్తిలి గ్రామాల్లో పశువులకు ఆయన గాలికుంటు టీకాలు వేశారు. ఈ నెల 2 నుంచి ఇప్పటి వరకు 3,890 పశువులకు టీకాలు వేశామని డాక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం నెలాఖరువరకు ఉంటుందని, రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

టీడీపీ నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం

దేవనకొండ: పి.కోటకొండలో బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడు మునిరంగడు వైఎస్సార్‌సీపీకి చెందిన వాడని టీడీపీ జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకుడు లుముబా అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ లైంగికదాడికి పాల్పడిన నిం దితుడు మునిరంగడుకు వైఎస్సార్‌సీపీ సభ్యత్వమే లేదన్నారు. కావాలనే టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సమావేశంలో పి.కోటకొం డ వైఎస్సార్‌సీపీ నాయకులు హనుమంతరెడ్డి, రామ చంద్ర, కృష్ణ, పెద్దలింగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

ఆలూరు: స్థానిక ప్రభుత్వ బాలుర-1, 2 పాఠశా లల్లో శనివారం నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్ర శాంతంగా జరిగింది. 567 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరు కావాల్సిన ఉండగా 117 మంది గైర్హాజరయ్యారు.

భక్తిశ్రద్ధలతో సవాసప్ప తాత ఉరుసు

తుగ్గలి: మండల పరిధిలోని చెన్నంపల్లిలో సవాస ప్పతాత ఉరుసు ఉత్సవాలు వైభవంగా నిర్వహి స్తున్నారు. శనివారం ముజావర్లు దర్గాపై చద్దర్ కప్పి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామస్తులే కాకుండా వివిధ గ్రామాల నుంచి కులమతాల కతీతంగా తరలి వచ్చిన భక్తులు దర్గాను సందర్శించి చక్కెర చదివింపులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తు లకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఉరుసు సందర్భంగా బంధుమిత్రుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది.



దర్గా వద్ద ప్రార్థనల్లో పాల్గొన్న ముజావర్లు

కర్ణాటక మద్యం స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఆదోని సెబ్ సీఐ హరికృష్ణ

ఆదోనిరూరల్: పట్టణంలోని ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు వద్ద సెబ్ అధికారులు కర్ణాటక మద్యాన్ని స్వా. దీనం చేసుకున్నారు. సెబ్ సీఐ హరికృష్ణ తెలిపిన వివ రాలు.. కర్ణాటక మద్యం తలిస్తున్నారనే సమాచారంతో సెబ్ సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పట్టణానికి చెం దిన బోయ మానస, బోయ వీరేశమ్మలను అదుపులోకి తీసుకుని సోదాలు చేయగా ఒక్కొక్కరి వద్ద ఆరు బా క్సులఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ కర్ణాటక మద్యం బయటపడింది. మొత్తం 12 కర్ణాటక మద్యం బాక్సు లను స్వాధీనం చేసుకుని, నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. తని ఖీల్లో ఆదోని సెబ్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది ముని,రోహిన్,సుధాకర్,విద్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాలుగో రోజుకు చేరిన వాల్మీకుల దీక్షలు

ఆలూరు: ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరుతూ వాల్మీకులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారానికి నాలుగో రోజుకు చేరాయి. వాల్మీకుల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అర్జున్‌తో పాటు పలువురు రిలేని రాహారదీక్షల్లో కూర్చున్నారు. శిబిరాన్ని వీఆర్‌పీఎస్ జిల్లా నాయకుడు రామాంజనేయులు, రిటైర్డ్ తహ సీల్దార్ మాదన్న, వైఎస్సార్‌సీపీ దేవనకొండ మం డలం కన్వీనర్ మల్లికార్జున తదితరులు సందర్శించి సంఘీభావం తెలిపారు.



దీక్షకు మద్దతు తెలుపుతున్న వీఆర్‌పీఎస్ నాయకులు

22న శ్రీరాముల ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలూరు: స్థానిక గుంతకల్లు రోడ్డు సమీపంలోని శ్రీరాముల దేవాలయంలో ఈ నెల 22న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వా హకులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీరాముల విగ్రహ ప్రాణప్రతిష్ఠాప నను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

అయోధ్య అక్షింతల పంపిణీ

చిప్పగిరి: అయోధ్య రామ మందిరంలో ఈ నెల 22న బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భం గా ప్రతి గ్రామానికి అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్నారు. శనివారం నంచర్ల గ్రామంలో రామ భక్తుల ఆధ్వర్యంలో అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్య క్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించి శ్రీరాముడి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

తుగ్గలి: బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్న జొన్నగిరికి చెందిన కె ప్రసాద్ గతేడాది డిసెంబర్ 27న గుండె పోటుతో మృతి చెందారు. తమతో కలిసి చదువుకున్న స్నేహితుడు కానరాని లోకాలకు వెళ్లాడని తోటి స్నేహితులు బాధపడ్డారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలను కున్నారు. 2023 బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా కలిసి రూ.35వేలు పోగుచేసి ప్రసాద్ భార్య ఎర్నాథ మ్మకు శనివారం అందజేశారు. పది నెలల క్రితం చనిపోయిన ఓ స్నేహితుడి కుటుంబానికి కూడా ఇదే బ్యాచ్ రూ.50 వేలు అందజేసింది. స్నేహితుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న వీరి స్నేహ బం ధానికి ప్రశంసలు దక్కుతున్నాయి.



జొన్నగిరిలో ఎర్నాథమ్మకు నగదు అందజేస్తున్న ప్రసాద్ స్నేహితులు

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

హాలహర్వి: మండలంలోని విరుపాపురం, నిట్రవట్టి గ్రామాల్లో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ఎంపీడీఓ ఆంథోనీ, తహసీల్దార్ మల్లికార్జున, బీజేపీ మండల అధ్యక్షులు బసవరా జు, సర్పంచ్ గాదిలింగ్స, సిద్దమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బీజేపీ ప్రభుత్వం చేసిన సేవలను, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఆయుష్మాన్ భారత్, ఫస ల్‌బీమా యోజన, అణగారిన వర్గాలకు సామాజిక భద్రత, రైతులకు సంక్షేమ భరోసా, పీఎం కిసాన్, చారిత్రాత్మక ప్రదేశాల పునరుద్ధరణ, అంకురభార తం, చోధకశక్తిగా స్వయం సమృద్ధి భారతం, వందే భారత్ రైలు తదితర పథకాలతో ప్రజలు లబ్ధి పొం దారన్నారు. కార్యక్రమంలో ఏఓ శివశంకర్, ఏపీఎం శివయ్య, ఏపీఓ హేమసుందర్, ఎంఈఓ శ్రీనివాసు లురెడ్డి పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు, అధికారులు

కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలి

హాలహర్వి: కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వాలని మాదాసి/మాదారి కురువ సంఘం ఆలూరు ఇన్ చార్జ్ బసవరాజు డిమాండ్ చేశారు. శనివారం పలు వురు కురువ సంఘం నాయకులు తహసీల్దార్ మల్లి కార్జునను కలిసి వినతి పత్రం అందజేశారు. గతం లో కురువలకు ఎస్సీ సర్టిఫికెట్ ఇచ్చేవారన్నారు. తర్వాత ఓబీసీ జారీ చేయడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు గాదిలింగప్ప, జె.నాగరాజు, ఈరన్న, గురులింగ పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వైభవంగా యోగి నరసింహస్వామి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తాదులు

పత్తికొండ రూరల్: పత్తికొండ-హోసూరు గ్రామాల మధ్య నరసింహస్వామి తోటలో కొలువుదీరిన మహాత్మా యోగి నరసింహస్వామి రథోత్సవం శని వారం వైభవంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తోటలో భక్తుల కోలాహలంతో సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భక్తజన సందోహం మధ్య స్వామివారి రథోత్సవాన్ని భక్తులు లాగారు. అనంతరం స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.